


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

16 సోమవారం నవంబర్ 2026 పేజీలు: 3

ఉమ్మడి నల్గొండ విద్యుత్ ఉద్యోగుల కబడ్డీ జట్టు ఎంపికకు సెలక్షన్స్

- **ఈనెల 17న నాగార్జున డిగ్రీ కళాశాలలో సెలక్షన్స్**
- **23 నుంచి 25 వరకు ఖమ్మంలో పోటీలు**
- **ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ తిరుగుడు శ్రీనివాస్**



నల్గొండ, నవంబర్ 15 (సత్యనిష్ఠ): ఉమ్మడి నల్గొండ విద్యుత్ ఉద్యోగుల కబడ్డీ సెలక్షన్స్ ఈనెల 17న మంగళవారం స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో జరుగుతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ తిరుగుడు శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వచ్చి సెలక్షన్స్‌లో పాల్గొని ఉమ్మడి నల్గొండ నుండి మంచి జట్టు ఎంపికకు సహకరించాలని కోరారు. ఇక్కడ ఎంపికైన జట్టు 23 నుంచి 25 వరకు మూడు రోజులపాటు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.

ఎరుపెక్కిన నల్లగొండ.. కదంతొక్కిన రైతాంగం

గడగోజు రవీంద్రాచారి ।
జర్నలిస్టు, రచయిత

నల్లగొండ, నవంబర్ 15 (సత్యనిష్ఠ): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల ఖిల్లా నల్లగొండ మరోసారి అరుణవర్ణమైంది. నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలతో ఈ పట్టణం అక్షరాలా 'ఎర్రగొండ'గా మారింది.

కదంతొక్కిన రైతాంగం

ఆదివారం మర్రిగూడ నుంచి ఎన్జీ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ జరిగింది. ఎడ్లబండ్లు, కొయ్య నృత్యాలు, డప్పులు, కోలాటాలతో సాగిన ర్యాలీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి లక్ష మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

రైతు హక్కుల గర్జన

గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ విముక్తి, కార్పొరేట్ ఆధిపత్యానికి అడ్డుకట్ట వంటి అంశాలపై నాయకులు గళమెత్తారు.



రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సాగుకు సాంకేతిక బలం, కళతో చైతన్యం

క్లాక్ టవర్ సెంటర్‌లో నవంబర్ 14 నుంచి 16 వరకు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆధునిక యంత్రాలు, నూతన సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జానపద గేయాలు, విప్లవ పాటలు, కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి.

భవిష్యత్తుకు కార్యాచరణ

1936లో ఆవిర్భవించిన కిసాన్ సభ మహాసభలకు 28 రాష్ట్రాల నుంచి 1,200 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, విద్యుత్ ప్రైవేటీకరణ, కౌలు రైతుల హక్కులు, మహిళా రైతుల గుర్తింపు, రైతు ఆత్మహత్యల నివారణపై చర్చించి రాబోయే మూడేళ్ల కార్యాచరణ రూపొందించనున్నారు. పదవుల కోసం కాదు.. ప్రజల కోసం! అధికారం కోసం కాదు.. హక్కుల కోసం! అన్న సందేశంతో నల్లగొండ సభ దేశ రైతాంగ ఉద్యమానికి దిశానిర్దేశం చేసింది.



సమాచార హక్కు చట్టం.. సామాన్యుడి చేతిలో వజ్రాయుధం!



నల్గొండ, నవంబర్ 15 (సత్యనిష్ఠ) : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా గ్రంథాలయంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ఆర్టీఐ చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్టీఐపై అవగాహన పెంచుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని, చట్టంలోని సెక్షన్లు, విజయాలను ఉదాహరణలతో వివరించారు. జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బైరు సైదులు గౌడ్ మాట్లాడుతూ అధికారులకు, ప్రజలకు వారధిగా ఉంటూ చట్టం సమర్థవంతంగా అమలయ్యేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్ పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. హాజరైన వారికి పుస్తకాలు, మెటీరియల్, ఐడీ కార్డులు ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు వై. హేమలత, జిల్లా కార్యదర్శులు కుప్పల క్రాంతి, తుంగతుర్తి రామకృష్ణ, శ్రీనివాస్, వేణు, హరినాథ్, శివయ్య, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

- **ప్రాథమిక పాఠశాలలకు మరణశాసనంగా మారిన జీవో నంబర్ 25ను రద్దు చేయాలి**
- **టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి డిమాండ్**



సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు మరణశాసనంగా మారిన జీవో నంబర్ 25ను తక్షణమే రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆరవ జిల్లా మహాసభల్లో భాగంగా ఆదివారం రెండో రోజు హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు ఎన్. సోమయ్య అధ్యక్షతన ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీని జూలై 2023 నుంచి వర్తించేలా తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రాథమిక పాఠశాలల మూసివేత, విలీనం, ఏకోపాధ్యాయ పాఠశాలల ఏర్పాటు వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, 50 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రతినిధుల సభలో జిల్లాలోని 25 మండల శాఖల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ విద్యారంగ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం, మౌలిక వసతులు కల్పించడం, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించడం, ఉపాధ్యాయుల ఆర్థిక, సర్వీస్ సంబంధిత సమస్యలను పరిష్కరించడం, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం, విద్యాశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు సీహెచ్. రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. యాకయ్య, జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆర్. దామోదర్, ఎన్. నాగేశ్వరరావు, జె. కమల, వి. రమేష్, బి. ఆడం, సీహెచ్. రమేష్, డి. లాలు, కె. పాండురంగాచారి, కె. జ్యోతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్. సాంబయ్య, సభ్యులు డి. శ్రీనివాసాచారి, సీహెచ్. గోవింద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వి. రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్. సైదులు, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, ప్రవంతి, రేణుక తదితరులు హాజరయ్యారు.

నారాయణ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

ఆటపాటలతో ఉత్సాహంగా విద్యార్థులు.నేటి బాలలే రేపటి భవిష్యత్తు : ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి





నల్గొండ, నవంబర్ 15 (సత్యనిష్ఠ):స్థానిక హైదరాబాద్ రోడ్డులోని నారాయణ ఈ – టెక్నో స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట పాటలతో బాగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ దివ్యరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది అని, బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి, నవంబర్ 15 (సత్యనిష్ఠ): చింతపల్లి మండలం సాయి సుమంగళి గార్డెన్స్‌లో తాదేడు గ్రామానికి చెందిన రాజమోని ఇద్దయ్య – లక్ష్మమ్మ గారి కుమారుడు శ్రీకాంత్ – రమాదేవి గార్ల వివాహ వేడుకకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, తిదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, తిదేడు గ్రామ పార్టీ అధ్యక్షులు పొనగంటి గోవర్ధనా చారి, పీఏసీఎస్ డైరెక్టర్ తిరుమని పాపయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, బేక్కం లక్ష్మణ్, బేక్కం సైదులు, బొడ్డు యాదగిరి, గంటిల ఆంజనేయులు, వలమోని వెంకటయ్య, మర్ల మల్లయ్య, ఉడుత శంకర్, శివర్ల శివ, బేక్కం మధు, గొడుగు హరి, ప్రసాద్, బన్నీ, మునగాల లక్ష్మణ్, పలువురు బంధువులు, నాయకులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్‌కు మళ్లీ శస్త్రచికిత్స

- **పరామర్శించిన సమాచార హక్కు చట్టం ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ పడిదల ప్రసాద్**



సూర్యాపేట, నవంబర్ 14 (సత్యనిష్ఠ) : గత ఏడాది నాగారం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సామాజిక కార్యకర్త, పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్‌కు కుడి చేయి హ్యూమరస్ ఎముక సరిగ్గా అతుక్కోకపోవడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో మరోసారి శస్త్రచికిత్స నిర్వహించారు. 2025 నవంబర్ 15న సూర్యాపేట జిల్లా నాగారం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. అదే ప్రమాదంలో యాతాకుల సునీల్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఆయన కుడి చేయి హ్యూమరస్ ఎముక రెండు వైపులా తీవ్రంగా దెబ్బతినడంతో అప్పట్లో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించి శస్త్రచికిత్స చేశారు. అయితే సంవత్సరం గడిచినా హ్యూమరస్ ఎముక పూర్తిగా అతుక్కోకపోవడంతో కిమ్స్ హాస్పిటల్, కొంపల్లి, హైదరాబాద్‌లో డాక్టర్ హరి ప్రకాష్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 5న మళ్లీ శస్త్రచికిత్స నిర్వహించారు. తొంటి భాగం నుంచి కొంత ఎముకను తీసుకుని, కుడి చేయి హ్యూమరస్ ఎముకకు బోన్ గ్రాఫ్టింగ్ చేసి రీ–ఆపరేషన్ నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం యాతాకుల సునీల్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో చికిత్స అనంతరం సూర్యాపేటలోని భగత్‌సింగ్ నగర్‌లో తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. యాతాకుల సునీల్‌కు రీ–ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న సమాచార హక్కు చట్టం ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ పడిదల ప్రసాద్ నవంబర్ 14న ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. సునీల్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే యాతాకుల సునీల్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో పాల్గొనాలని నాయకులు ఆకాంక్షించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

ఎన్ఆర్ఎస్ గార్డెన్స్‌లో వివాహ వేడుక



నల్గొండ, నవంబర్ 15 (సత్యనిష్ఠ) : నల్గొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ లో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పీఏ విశ్వ రాంప్రసాద్ బామ్మర్ది మనోజ్ కుమార్ – హిమబిందు వివాహ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి.

అప్పన్నపేట స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలు

సత్యనిష్ఠ గరిడేపల్లి



మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ సమీపంలో గోర రోడ్డు ప్రమాదం జరిగింది లారీ, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్నగర్‌కు చెందిన వంట మాస్టర్లుగా గుర్తింపు పొందిన షేక్ నజీర్, ఆయన భార్య హుస్సేన్ బి కల్లేపల్లి మైసమ్మ ఆలయం వద్ద వంట పని ముగించుకుని తిరిగి వస్తుండగా అప్పన్నపేట సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను లారీ ఎదురెదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ నజీర్ అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన భార్య హుస్సేన్ బికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉంది లారీ నడిపి ప్రమాదానికి కారణం అయినట్లు తెలిపారు.

ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభలు

బెల్లంకొండ సత్యనారాయణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కోదాడ నవంబర్ 15 (సత్యనిష్ఠ) నేటి నుండి నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు నడిగూడెం మండలం నుంచి బయలు దేరిన రైతు నాయకులకి రైతు సంఘం జెండా ఊపి ప్రారంభించిన రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు నుండి నల్లగొండలో జరిగే జాతీయ మహాసభలలో ఈ దేశ భవిష్యత్తు రైతులు నిర్ణయించే విధంగా తీర్మానాలు , డిమాండ్లు ప్రభుత్వ ముందు ఉంచ బోతున్నారని ఇప్పటికే అన్ని రాష్ట్రాల నుండి రైతు నాయకులు ప్రతినిధులు హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, రేఖ తిరుపయ్య, ముస్కు వీరస్వామి, బృందావనపురం మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, బొడ్డు వెంకట్ నారాయణ, కొండూరు యాలాద్రి, జమ్మి ఎల్లయ్య, బొల్లేపల్లి గోపీచంద్, కిన్నెర ఎంకన్న, కాసాని ఎంకన్న, నగేష్, కృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.